## విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | Editorial | : | Banda Ravi Sankar | 1 |
| 2. | సతీసహగమనం | : | మధుబిందు దాములూరి | 3 |
| 3. | శ్రీ పాలపర్తి నరసింహం | : | సిలువేరు సుదర్శన్ | 5 |
| 4. | నా హిందుధర్మము, దాని సారాంశమగు పరిత్యాగము, సమర్పణము | : | గాంధీ | 8 |
| 5. | రామమోహనుడు సర్వతోముఖ సంస్కరణము | : | ఎమ్.వి.ఎస్. సుబ్బారావు | 11 |
| 6. | Stress The Way To Handle | : | D. Kalavathi | 13 |
| 7. | Brahmo Samaj & Religion | : | Keshav Chand | 15 |
| 8. | Strengthening Our Spiritual And Social Journey: The Influence Of The Brahmo Dharma | : | Dr. Arup Kumar Das | 17 |
| 9. | ReligIion And Socio-Secular Engagement | : | D. Jeevan Kumar | 20 |
| 10. | Zoom Prayer Invitation | : | | 23 |
| 11. | బ్రహ్మ సమాజ క్యాలెండర్ (జులై, ఆగష్టు ) | : | చల్లా కేశవచంద్ | 24 |


బ్రహ్మ సమాజమును శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ 1828లో స్థాపించారు. అత్యంత ప్రాచీనములు, సనాతనములైన వేద గ్రంథాలలో వివరించబడిన ఏకేశ్వరోపాసన, సర్వమత సౌభ్రాతృత్వం, హేతుపూర్వక మత దృక్పధం, వసుధైకకుటుంబం వంటి సిద్ధాంతాలను అనుసరించు వారి సమూహమే బ్రహ్మసమాజం. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, బ్రహ్మానంద కేశవచంద్ర సేన్, పండిట్ శివనాథ శాస్త్రి, కందుకూరి వీరేశలింగం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు మొదలైన వారు దీనిని ఎంతో వ్యాప్తి చేసారు.



DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (24) July జులై - 2020 సంచిక (2)

Editorial

## satyam jńānam anamtam brahma

- Banda Ravi Sankar

As Brahmos, our personal mission is to seek the truth about the highest reality, God. This is what the following lines from the Taittiriya Upanishad talk about:

"satyam jńānam anamtam brahma ānamdarūpam amrtam yad vibhāti"

We recite this mantra in our daily upasanas. This mantra explains the great attributes of the Almighty and helps us understand Him better. Unfortunately the words of the mantra are often misinterpreted, and lead to some confusion in one's understanding of God.

This article is part of a forthcoming series. In this first part, we will take a close look at the meanings of the terms "satyam" and "anantam" and the deeper implications that these meanings have. We will continue with the explanations of the other terms used in the mantra in the next editions.

Let us start by discussing the word "satyam". At times we use familiar words without thinking too much about them. We take them for granted, and that leads to part-knowledge, as sometimes due to language limitations these words are not understood properly. satyam is commonly translated as 'truth', and some people say that God is truth. But what exactly does it mean, that God is truth?

Let us say, we know what God is. Let's move on then and ask what the truth is. In English, fortunately or unfortunately, the truth is defined as a fact - a statement or an idea about something that is accepted as true. Let us take for example the statement "I put on a yellow shirt today". Is that the truth? Or we may say, "The Brahmo Samaj is located in Rukmani Colony in Bangalore". This is a fact; it is true. Or we may say that the capital of India is Delhi, or that the sun rises in the east. When we say these things, in the English language they are called truths.

When we call such statements as

truths, do we mean that the meaning of these sentences is God? Or do these sentences somehow represent God? It is obvious that this is not so. What then is the meaning of saying that the truth is God? Can the truth, as we have defined it just now, become God? If not, then what is the truth? This is unfortunately a very common misconception or confusion that exists in peoples' minds when we talk about the truth. It arises out of a language limitation in English when compared to Vedic Sanskrit.

As per Vedic Sanskrit, "sat" in satyam, means eternal. Eternal is that which will last forever. Let us take the example that the capital of India is Delhi. Maybe after a thousand years this might not be true anymore, Bangalore may become the capital of India. As we can see, the truth that "Delhi is the capital of India" is only true for a certain period of time.

If you had said five years ago, "There is a Bungalow here", and if today it no longer stands, does it mean you told a lie? No, you didn't. All the truths that we are talking about - the facts that we are stating - they are all relative. They need to be contextualised by time, location, the speaker, and so on. These so-called "truths" cannot be called God.

It is what we can say about God, irrespective of time, irrespective of geography, irrespective of any other condition, that is eternal. If we say that God is the Creator, even after a thousand years, God will still be the Creator. A few billion years ago, God only was the Creator. There is no other Creator. So this information about God, which has not changed nor will change over an infinite period, is eternal. Only when it relates to God can this hold true. Any information related to any object in the universe may change over time. However, any information related to God, irrespective of even billions of years, remains eternal. That is the reason we say God is "sat". It is unfortunate that there is no exact translation in English for the word satyam, because this is a beautiful Vedic Sanskrit word.

So now we know that "sat" means eternal, something that will neither change, nor be destroyed. When we say "satyam jnyanam anantam brahma", it doesn't mean that God is the truth. It means that any information you may say related to God is eternal. It can be proven irrespective of time or space. If we say that God sustains the entire universe, it remains constant or eternal even after thousands of years. Or if we say, " God is omniscient", it remains true at any point in time. This is what the following sloka illustrates.

01. satyēnōttabhitā bhūmih sūryēnōttabhitā dyauh | rtē nādityāstisthanti divi sōmō adhi śritah ||

(atharva – 14 – 29 – 01 – 01 – 01)

**Meaning:** "O Almighty! You are eternal God! It is because of You that the Earth, the sky, the Sun, and the divine worlds all shine brightly (are sustained). O Provider of knowledge, the whole Universe is sheltered by your eternal rules".

"After, "satyam jńānam" comes

the word “anamtam”. “ananta”, as we all know, means infinite; infinite in all senses. If we consider the knowledge of God, it is infinite knowledge; if we consider God’s kindness, it is infinite kindness; if we consider the power of God, it is infinite power. There is no aspect of God that can be matched. For us to power a light bulb, we may need 2-kilo watt, or 4-kilo watt or 10-kilo watt, or even 100-kilo watt per month. God, on the other hand, makes the Sun give light and energy to the entire solar system, for thousands of years together. No creature or system in this Universe can match the scale of what God does. This is what Ananta means: infinite in all senses, that which has no boundaries and which cannot be measured. The greatness of God cannot be measured by any of the systems that we have.

A human being has five physical senses that allow him to perceive a wide range of things in many ways. But these five senses also limit a person’s ability to the range of perception that they allow. We cannot perceive anything that is beyond the human visible spectrum. But God who created light and the entire electromagnetic spectrum from infrared to ultraviolet and all the colors in between that we can see, is beyond all these things. If we think of space, even if we travelled at a speed of 3 lakh kilometers per second in an attempt to reach one end of the Universe, it would probably still take us a few billion years to cross that distance. When nobody can even measure the Universe, how do you measure God, the One who is not measurable? This attribute of God is called “anamtāya”; that which is beyond our perception or measurement.

In the article for this edition, we have discussed the terms Satyam and Anantam. We have seen how misinterpretations have led to the widespread use of platitudes such as “Truth is God”. But by using rational thought we can easily start perceiving how much more subtle and deeper the meaning of the words “Satyam jynanam anantam brahma” is. We will continue the analysis of thes lines from the Taittiriya Upanishad as we discuss more words and their implications in the following edition.

(Note : In this article we have used IAST script for sanskrit text)

---

## సతీ సహగమనం

**– మధుబిందు దాములూరి**

**భాగము 2**

పూర్వ సంచికలో భారతదేశంలోని సతీ సహగమనం అనే దురాచారం గురించి, దాని పుట్టు పూర్వోత్తరాలు, ప్రభావం ఇత్యాది అంశాల గురించి చర్చించాం. ఇప్పుడు సతికి వ్యతిరేకంగా జరిగిన ప్రయత్నాలు, సతి నిషేధానికి సంబంధించిన వివరాలు, ప్రస్తుత పరిస్థితులు ఇత్యాదులను తెలుసుకుందాం.

సతి ఆచారం తప్పని ఋజువు చేయడానికి ఏడవ శతాబ్దంలో బాణభట్ట (హర్షవర్ధన రాజు యొక్క ఆస్థాన కవి), 12వ శతాబ్దంలో దేవనభట్ట మొదలైన వారు చాలా శ్రమించారు. అలాగే భారతదేశాన్ని పరిపాలించిన మొఘల్ చక్రవర్తులైన అక్బర్, ఔరంగజేబ్, హుమాయున్

తదితరులు కూడా ఈ ఆచారాన్ని నిషేధించాలని ప్రయత్నం చేసారు, నిషేధాజ్ఞలు కూడా విధించారు. కానీ వీరు ఎవ్వరూ సతిని కొంత కూడా నిషేధించలేకపోయారు.

17వ శతాబ్దంలో బ్రిటీష్ గవర్నమెంట్ భారతదేశాన్ని పరిపాలించటం మొదలైన తర్వాత క్రిస్టియన్ మిషనరీస్‌కి సంబంధించిన వ్యక్తులు భారతదేశానికి రావటం జరిగింది. హిందూ చక్రవర్తులు, ముస్లిం రాజులు నిషేధించలేని ఆచారాన్ని స్పృశించటానికి క్రిస్టియన్ గవర్నమెంట్ కూడా సాహసించలేకపోయింది. 1772వ సంవత్సరంలో ఒక ప్రభుత్వ అధికారి ఒక స్త్రీని సతి నుంచి రక్షించటానికి ప్రయత్నించగా ఆ గ్రామ ప్రజలు అందరు కలిసి మూకుమ్మడిగా అతనిపై దాడి చేసారు. ఇటువంటి సంఘటనలతో కూడిన ప్రజావ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని బ్రిటీష్ ప్రభుత్వం కూడా సతిని నిషేధించాలనే ఆలోచన కూడా చేయలేక పోయింది. అయితే 1805వ సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం కొంతమంది హిందూ పండితులను సతి విషయంలో స్పష్టమైన వివరణలు, శాస్త్ర సమ్మతమైన విషయాలు తెలియచేయమని కోరింది. ఆ సందర్భంగా ఘన్ శ్యామ్ శర్మ అనే పండితుడు ఈ క్రింది విధమైన మార్గదర్శకాలు తెలిపాడు.

" మరణించిన భర్తతో కలిసి స్త్రీ స్వచ్ఛందంగా చితిలో కాలిపోవాలని అనుకుంటే, ఆ స్త్రీ పసిపిల్లల తల్లి కాకపోతే ఆవిడ ఆ విధంగా చేయవచ్చు, అయితే ఆ స్త్రీ యుక్తవయస్కురాలు అయి ఉండాలి. గర్భవతి అయిన స్త్రీ సతి చేయరాదు. ఒకవేళ ఆ స్త్రీ పసిపిల్లల తల్లి అయి ఉంటే ఆ పిల్లల సంరక్షణకు తగిన ఏర్పాట్లు చేసి మరణించవచ్చు.

సతి కావటానికి ముందు ఆ స్త్రీ ఒక ప్రతిజ్ఞ లేదా ప్రమాణం చేయవలసి ఉంటుంది. ఒకసారి ప్రమాణం చేసాక ఆ మహిళ భయముతోనో లేక మరే కారణం చేతనైనా ఆ ప్రమాణాన్ని భంగపరిస్తే, అంటే సతి అవకపోతే ఆవిడను పవిత్రపరిచి తన వారిలో కలపటానికి భారీగా దక్షిణలు సమర్పించాల్సి ఉంటుంది.

ఈ విధంగా పండితుల అభిప్రాయాలు సేకరించటం మినహా బ్రిటీష్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది. 1812 వ సంవత్సరంలో పైన తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొన్ని రూల్స్ ని ఏర్పాటు చేసింది. అంటే బలవంతంగా సతి కాకుండా చూడాలని, గర్భవతులను సతి చేయరాదని, 16సంవత్సరాలలోపు ఆడపిల్లలను సతి చేయరాదని మొదలైన కొన్ని చట్టాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేసింది కానీ అవి భారతదేశం లోని ఏ ప్రాంతంలో కూడా ఆచరణలోకి రాలేదు. ఈ విధమైన ప్రతిపాదనలు రాగానే నాటి సమాజంలోని ప్రముఖులు, కులీన బ్రాహ్మణులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది తమ మతపరమైన విషయమని, ఇందులో తలదూర్చవద్దని బ్రిటీష్ గవర్నమెంట్‌కు గట్టిగా హెచ్చరికలు జారీ చేసారు. ఇది భారతీయుల శాస్త్రాలకు సంబంధించిన విషయం కాబట్టి అందులో తలదూరిస్తే తమ ప్రభుత్వ మనుగడకు ప్రమాదం వస్తుందని బ్రిటీష్ ప్రభుత్వం వెనుకంజ వేసింది.

ఇప్పుడు ఒకసారి సనాతన ధర్మ శాస్త్రమైన వేదములో అసలు సతి అనే ఆచారం ఉందా/ లేదా అనే విషయాన్ని చర్చిద్దాం. (పైన పండితులు తెలిపిన విషయాలలోని వాస్తవికతను కూడా తెలుసుకుందాం).

ఆనాటి పండితుల నివేదిక ప్రకారం చెప్పిన విషయాలు మరియు వేదంలోని వాస్తవాలు పోల్చి చూద్దాం

» బ్రిటీష్ ప్రభుత్వానికి పండితులు ఇచ్చిన నివేదిక ప్రకారం, మరణించిన భర్తతో కలిసి స్త్రీ స్వచ్ఛందంగా చితిలో కాలిపోవాలని అనుకోవడం శాస్త్ర సమ్మతం,

» ఒక మనిషి స్వచ్ఛందంగా మరణించటం గురించి వేదంలో ఏమి చెప్పారో చూద్దాం,

అథర్వ వేదంలో

**"పశ్యేమ శరదః శతమ్, జీవేమ శరదః శతమ్"** అని చెప్పారు.

అంటే "భగవంతుని అనుగ్రహాన్ని పొందటం

కోసం మనిషి వందేళ్ళు జీవించాలని కోరుకోవాలని" చెప్పారు. యజుర్వేదంలోని వాజసనేయ సంహితలోని రెండవ శ్లోకంలో "జిజీవిశేశతమ్ సమా" అని ఆదేశించారు. అనగా మనిషి మంచి పనులు చేస్తూ ఆయుః పర్యంతం జీవించాలనే కోరికను కలిగి ఉండాలని, ఆత్మహత్య మహాపాపమని చెప్పారు.

ఈ విధంగా వేదంలో పలుమార్లు మనుష్యులు అందరు కేవలం భగవంతుడి అనుగ్రహాన్ని పొందటం కోసం జీవించాలని, మరణించాలని కోరుకోరాదని చెప్పారు. కాబట్టి భర్తతో పాటు మరణించాలని ఒక స్త్రీ కోరుకుంటే అది శాస్త్ర విహితమని, ఆ స్త్రీ చాలా పవిత్రురాలని చెప్పటం శాస్త్ర విరుద్ధమని గుర్తెరుగవలెను.

» వేదంలో భర్త మరణించిన స్త్రీని గురించి చెప్పిన విషయములు ఈ క్రింది శ్లోకం ద్వారా తెలుసుకుందాం,

**ఉదీర్ష్వ నార్యభి జీవలోకం గతాసుమేతముప శేష ఏహి। హస్తగ్రాభస్య దధిషోస్తవేదం పత్యుర్జనిత్వమభి సం బభూథ**

**(అథర్వ -18-03-02)**

ఓ నారీ, మరణించిన భర్తను తలుచుకొనుచు బాధతో విశ్రమించకుము. సమాజములో ఉండే మనుష్యులతో కలిసి మెలిసి జీవనమును సాగించుటకు ఉద్యుక్తురాలివి కమ్ము. నీతో సహజీవనమును చేయగోరు మరొక మంచి వ్యక్తిని శాస్త్రబద్ధముగా పతిగా స్వీకరించుము. శాస్త్ర సమ్మతమైన విధముగా సంతానమును ప్రాప్తించుము. **- సశేషం** ✧

---

## శ్రీ పాలపర్తి నరసింహం

**- సిలువేరు సుదర్శన్**

శ్రీ పాలపర్తి నరసింహంగారి తల్లితండ్రులు పాలపర్తి హనుమాయమ్మ శేషయ్యగారులు. శ్రీ పాలపర్తి శేషయ్యగారికి ఐదుగురు పుత్రులు, ముప్వురు పుత్రికలును గలిగిరి. శ్రీయుతులు రామమూర్తి, నరసింహము, భావ నారాయణ, ఆంజనేయులు, కృష్ణమూర్తి గారు పుత్రులు, శ్రీమతులు సుబ్బలక్ష్మమ్మ, వరలక్ష్మమ్మ, అనసూయగార్లు పుత్రికలు.

శ్రీ పాలపర్తి శేషయ్యగారి ద్వితీయ పుత్రుడగు శ్రీ నరసింహంగారు 19.10.1885 వ తేదీన జన్మించిరి. శ్రీ నరసింహంగారి తండ్రి శేషయ్యగారు సంపద సామర్థ్యము గల వారగుట వలన తమ కుటుంబమును అత్యంత వైభవముతో నిర్వహించగలిగి యుండిరి. కానీ మిత్రుల ప్రోత్సాహము వలన, తాను సంపాదించిన సర్వస్వమును, వ్యాపారమునందు వినియోగించి తుదకు కృతకృత్యులు కాలేక ఆస్తిపాస్తులన్నింటిని కోల్పోవుట తటస్థించెను. తుదకు స్వగృహమును వీడి పరుల పంచల తలదాచుకొనవలసిన అవస్థ పట్టినప్పుడు, సహధర్మచారిణి హనుమాయమ్మగారు తాను నిండు చూలాలుగా ఉన్నను, తన భర్త మానసిక దౌర్బల్యము వలన ఆత్మహత్య కార్యమునకు తలపెట్టకుండ భర్తను రక్షించుకొనగలిగెను. ఈశ్వర కారుణ్యమునందుగల అచంచల విశ్వాసం మరియు చలించని భగవద్భక్తి ఆమె సంపదలైయుండెను. మంత్రతంత్రముల యెడల నమ్మకమామెకెన్నడును లేదు. గర్భిణీ స్త్రీలు గ్రహణమును గాంచదరను నమ్మకమామెకెన్నడును లేదు.

నేటి విద్యార్థులకు పాఠశాలల యందు సరియైన శిక్షణ నొసంగజాలిన ఉపాధ్యాయులును, గృహముల యందు వీరి అభ్యున్నతికి అనుకూల వాతావరణము నెలకొల్పజాలిన జననీజనకులును లేరు. తల్లిదండ్రుల ధార్మిక దృష్టి, ప్రవర్తనము, నరసింహముగారి భావభివృద్ధికి అనుకూలముగా ఉండెను. నరసింహముగారి సహధ్యాయులగు కామరాజు, హనుమంతరావుగారు, కోటంరాజు సోదరులు పున్నయ్యగారు, రామారావుగారు, వేదాంతం వెంకట కృష్ణయ్యగారు మొదలగు ప్రముఖులెందరో బ్రహ్మధర్మ ప్రచారకులుగా, సంఘసంస్కర్తలుగా, పత్రికాధిపతులుగా, స్వాతంత్ర్య సమరవీరులుగా తయారయ్యారన్నచో అట్టి నరసింహారాయలుగారి వంటి వారు ఈ ప్రగతి

శీలములగు మహోదార్యమములందెంత ఉత్తేజ పరచబడిరో ప్రస్ఫుటము కాగలదు.

1906వ సంవత్సర ప్రాంతమున గుంటూరులో కలెక్టరు ఆఫీసు నందు ఉద్యోగమున బాపట్ల తాలుకా గుమాస్తాగా చేరిరి. పైసా ప్రతిఫలమాశించకుండానే వారి పనిని నకాలములో చేయుచుండుట వలన కరణములందరకును బ్రహ్మానందమయినది. ఆనంద పారవశ్యమున జనకులు శేషయ్య గారితో "ఆహా! మీ అబ్బాయి ఏమి ధర్మాత్ముడండీ! ఈ సంవత్సరం బాపట్ల ఫిర్కా కరణాలకు మూడువేల రూపాయలు ఆదా" అని ప్రస్తుతించారట. ఆ సమయములో జరిగిన ఒక సంఘటనను తెలుసుకొందాము "రాత్రి పదకొండు గంటల సమయం, ఎవరో జవాను "వచ్చేటందుకు వీలుకాకపోతే ఈ కాగితముపై మొన్నటి తారీఖు వేసి సంతకము పెట్టమన్నారు" అది కలెక్టరు గారికి పంపవలెనట అని చెప్పాడు. వారు నిరాకరించిరి. జనకులు, జననియును హనుమాయమ్మగారు నచ్చజెప్పిన నరసింహంగారు మాత్రం అంగీకరించలేదు. అప్పుడు తారీఖులు వేయవలసి వచ్చు ఉద్యోగమునిక చేయజాలనని నిశ్చయించుకొని ఫైలు త్రిప్పిపంపిరి. మరునాడు నరసింహంగారు తమ ఉద్యోగానికి రాజీనామానిచ్చిరి".

ప్రార్థనా సమావేశములందు తనతోపాటు ఉత్సాహములతో పాల్గొన్న కొందరు స్నేహితులు కలసి, ఒకనాడు కులతత్వ సూచకమగు యజ్ఞోపవీతమును తీయుదుమని తీర్మానించుకొనిరి. వెంటనే దానిని తీసి క్రిందబెట్టిరి. మిత్రబృందము మరల తమ యజ్ఞోపవీతములను స్వీకరించిరి. తమ నిర్ణయం ప్రకారం నిశ్చలచిత్తులై నిలచినవారు నరసింహముగారొక్కరే. బంధువులెల్లరు వచ్చి ఆయన మనస్సును మార్చుటకు ప్రయత్నించి విఫలులైరి. తల్లిని "అమ్మా! నీకు అయిదుగురు కొడుకులున్నారు గదా, ఒకరిని భగవంతుని సేవకై సమర్పించలేవా?" అని నరసింహముగారడిగారట! ఆయనగారిలో గల ధైర్యస్థైర్యములు తన తల్లి నుండి సంక్రమించినవే. వాటి వలననే ఆయన ధర్మాచరణ యందు కఠోరదీక్షను కలిగి, తన యజ్ఞోపవీతమును విసర్జించి ఆప్తబంధువులకు, కన్న తల్లితండ్రులకు దూరమై, స్వసంఘము నుండి వెలివేయబడి ఏకాకిగా ఉన్నను చెక్కుచెదరలేదు.

తనకెంతటి సన్నిహితులైనను, ఆత్మప్రబోధము వలననే పరివర్తనము చెందవలెను గాని తనపైగల మమకారము వలన గాదనియు, ఈ విషయమై ఎవరిపైనను ఎట్టి బలవంతముండరాదనియు నరసింహంగారు మనస్ఫూర్తిగా విశ్వసించిరి. బంధువుల గృహములందు జరుగు వివాహాది శుభకార్యములకు పోవుట కూడా మానుకొనిరి. వారి ఇండ్లకే పోవలసివస్తే, తనకు ప్రత్యేకముగా భోజనసదుపాయముల చేసికొను చుండెడివారు. తనను పంక్తిబాహ్యునిగా పరిగణింపెడివారిపై గూడ ఎంత ప్రేమ!.

మంత్రతంత్రములచే నరసింహం గారి ప్రవర్తన మార్చవచ్చుననెడి ఆశతో, ఒకనాడు మంత్రించిన కాగితమును మడచి ఆయన పడుకొను మంచముపైనున్న దిండు క్రింద నుంచిరి. మరునాడు ఆయన కంటపడెను. "ఈ కాగితం నా తలక్రింద పెడితే తన మాటలు వింటానని పాపము మా నాన్న ఆశ" అని చిరునవ్వు నవ్విరి.

అవసాన సమయమందు గూడ తండ్రి శేషయ్యగారి నయనములు అశ్రుపూరితములయ్యెను. కారణమేమని ప్రశ్నించగా "నరసింహయ్య ఒంటరివాడై పోతాడే'' అని సమాధానమిచ్చిరి, తల్లియగు హనుమాయమ్మగారు ధైర్యముతో "వాడి విషయమై మీరు బెంగపెట్టుకోకండి. వాడిని ఎప్పటికి నేను వదిలిపెట్టను" అని వాగ్దానము చేసిరి. ఆ మాట వినగానే శేషయ్యగారు ప్రాణము విడిచిరి. తన వాగ్దానమును హనుమాయమ్మగారు నెరవేర్చిరి.

శ్రీ దేశిరాజు పెదబావయ్యగారు రాజమహేంద్రవరములో ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేయుచుండిరి. నరసింహంగారు వీరేశలింగం పంతులుగారితో ఆస్తికోద్యమములో పాలుపంచుకొనవలెనని పెదబాపయ్యగారికి తెలుపగా,

బాపయ్య గారెంతో సంతోషించి వీరేశలింగం పంతులు గారితో చెప్పి బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి లోయర్ సెకండరీ పాఠశాలలో నరసింహగారికి ఉపాధ్యాయ పదవినిప్పించిరి. స్వగ్రామములో గవర్నమెంటు తాలుకా ఆఫీసులో చేయుచున్న ఉద్యోగమునకు రాజీనామానిచ్చి రాజమహేంద్రవరములో ఉపాధ్యాయ వృత్తిలో చేరిరి. తదుపరి హితకారిణీ హైస్కూలుగా మార్చివేసిరి. అదియే యిప్పుడు శ్రీవీరలింగ ఉన్నత పాఠశాల అనుపేర నొప్పుచున్నది. మూడు నాలుగు సంవత్సరములు పనిచేసి అనారోగ్య కారణమున ఆ ఉద్యోగమును గుంటూరుకు మార్చుకొనెను.

1911వ సంవత్సరము ఫిబ్రవరిలో జనకుని మరణానంతరం బావట్ల కాపురము తీసేసి, నరసింహంగారు తన తల్లిని, ఇరువురు చెల్లెండ్రను తోడ్కొనిపోయి రాజమహేంద్రవరమున కాపురము పెట్టిరి. వరలక్ష్మీగారిచే, వీరేశలింగం గ్రంథాలయ పుస్తకములు తెచ్చి చదివించేవారు. 16-8-1914 తేదిగల ధర్మసాధని యందు సంపాదకీయములో స్త్రీ జాతి అభ్యున్నతికై మహదాశయములు వివరించిరి. తమ బిడ్డలు సద్గుణ సదాచార సంపన్నులు కావాలనుకొన్న తమ గృహమును సంస్కరించుకొనవలెను. సకల సద్గుణాంకురములు గృహమునందే మొలకెత్తి పెంపొందును. తాలుకా అభివృద్ధిసంఘం వారు స్త్రీల నిమిత్తం బహుమతి పరీక్షలనేర్పాటు చేసిరి. దానిలో పాల్గొని వరలక్ష్మమ్మగారు ప్రథమురాలిగా ఎన్నబడిరి. 1915వ సంవత్సరములో ఆమెకు నోసూరి నారాయణ స్వామినాయుడుగారి స్వర్ణపతకము లభించెను. నరసింహంగారె విజ్ఞానచంద్రిక పరీక్షలకు, భక్తిప్రచారిణీ పరిషత్పరీక్షకు వెళ్ళి జయముపొందిరి. తదుపరి ఆమె ప్రఖ్యాత రచయిత్రిగా పరిగణింపబడెను. సాహిత్యమున ఈమె చిరకాలము నుండి చేయుచున్న విస్తార కృషిని గమనించి సువర్ణకంకణాదులతో, వేయిన్నూట పదహారులతో సత్కరించిరి.

తదుపరి బోధనాభ్యాసన పాఠశాల యందు గుంటూరులో ఉపాధ్యాయులుగా నరసింహంగారు చేరిరి. శ్రీరఘుపతి వెంకటరత్నమునాయుడుగారు ఆంధ్రదేశములో ధర్మవ్యాప్తికై కాకినాడలో ఆంధ్రబ్రహ్మసాధనాశ్రమ స్థాపనము చేసిరి. పూర్ణమైన విశ్వాసంతో ఉపాధ్యాయోద్యోగమునకు రాజీనామానిచ్చి, సాధనార్థియై ఆశ్రమమున నరసింహంగారు ప్రవేశించిరి. 1912 వ సంవత్సరం డిసెంబరు 25వ తేదీన కాకినాడలో శ్రీపిఠాపురము మహారాజావారి బంగళాలో సేవకులను సమావేశపరచి, సేవకసంఘ ఆవశ్యకతను తెలుపుతూ శ్రీరఘుపతి వెంకటరత్నం నాయుడుగారు ఈశ్వరోపాసన గావించిరి. 1913 ఫిబ్రవరి 19వ తేదీన కాకినాడ యందే బ్రహ్మసాధనాశ్రమము అను ఒక సేవక సంస్థ ఏర్పడినది. శ్రీ పాలపర్తి నరసింహంగారు దానిలో సభ్యత్వమును స్వీకరించిరి. "విద్యానికేతనము", "వాల్మీకాశ్రమము", "ఆంధ్రబ్రహ్మపోస్టల్ మిషన్", "ధర్మసాధని పత్రిక" ఇవన్నీ నెలకొల్పబడి నిర్వహింపబడుచుండెడివి. శ్రీ పిఠాపురము మహారాజావారు ధన సహాయము జేయబూనుకొనిరి. తర్వాత కొన్ని కారణాలవల్ల ఆపివేసిరి. అప్పుడు ఆశ్రమములోనున్న కామరాజు హనుమంతరావు గారొక్కరే గృహస్థు వారి భార్య శ్రీమతి సుందరమ్మగారు ఆశ్రమ మాతయై అందరిని కనిపెట్టుకొని చూచెడిది. పురవీధులందు సాంఘిక పారిశుధ్యము, మధుపానాది దుర్వ్యసనముల గూర్చి, వ్యభిచార నిర్మూలనము గూర్చి ప్రబోధకర ప్రసంగములు గావించిరి. వాల్మీకాశ్రమము, విద్యానికేతనము వంటి సంస్థలను నెలకొల్పి హరిజనసేవ నొనర్చిరి.

# నా హిందూ ధర్మము, దాని సారాంశమగు పరిత్యాగము, సమర్పణము

- గాంధీ

(క్విలాన్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో గాంధీజీ ఒక ఉపనిషన్మంత్రమును తీసికొని, అందలి హిందూ మతవిశ్వాస సారాంశమును మొదటసారి ఉద్ఘాటించినారు. తదుపరి ఇతరచోట్ల జరిగిన సభలలో ఆ సర్వతోముఖమగు మంత్రమున గర్భితమైన అంతర్భావములను సులభమైన వ్యాఖ్యలతో విశదీకరించారు. విపుల వ్యాఖ్య లేకుండా ఆ మంత్రం యొక్క భావార్థాన్ని గురించి తొలిదినం క్విలాన్‌లో గాంధీజీ చేసిన ప్రసంగం ఈ క్రింద పొందుపరచబడినది.)

హిందూమత సారమునందును గర్భితమొనర్చుకున్నట్లుగా నేను భావించే ఒక విశిష్ట మంత్రమును ఈనాడు మీకు పఠించి వినిపించబోతున్నాను. మీలో చాలామంది ఈశోపనిషత్తు పేరు విని వుంటారు. చాలా సంవత్సరాల క్రితం నేను దానిని సవ్యాఖ్యానంగా భాషాంతరీకరణ రూపంలో చదివి వున్నాను. ఎరవాడ జైలులో వుండగా దానినంతను నేను కంఠస్థం చేసుకున్నాను. అప్పుడింకా నన్నది పూర్తిగా ఆకర్షించలేదు. గత కొలది మాసాల ఈమధ్యలో నన్నది పూర్తిగా వశం చేసుకున్నది. హఠాత్తుగా ఎందువల్లగాని ఉపనిషత్తులూ, ఇతర మతగ్రంథాలూ అన్నీ ఒక్కసారిగా కాలి ధూళిపాలైపోయినా, ఈ ఒక్క శ్లోకము మాత్రం హిందువుల కంఠగతమై మిగిలితే చాలు, ఆ ఒక్క శ్లోకం ద్వారానూ హిందూమతం చిరస్థాయిగా జీవించి వుండగలదని నాకిప్పుడు ప్రగాఢమైన విశ్వాసం ఏర్పడింది.

ఇక ఈ మంత్రం నాలుగు భాగాలుగా విడుతుంది. మొదటి భాగం - ఈశావాస్యమిదం సర్వం, యత్కించ జగత్యాం జగత్. దీనికి, నా అనువాదం ప్రకారం, ఈ విశ్వ సర్వస్వమందు మనకు కనిపించే అన్నిటిలోనూ పరమేశ్వరుడు పరివ్యాప్తుడై వున్నాడు అని అర్థం. తర్వాత, రెండవ భాగం, మూడవ భాగం కలిసి వుంటాయి. ఈ వాక్యంలో - తేనత్యక్తేన భుంజిదా. దీనిని రెండుగా విభజించి, అనువదిస్తాను - దానిని త్యజించు; దానిని అనుభవించు - అని. ఈ అర్థాన్నే ఇస్తూ, ఇంకొక అనువాదం ఇలా వుంది - ఆతడొసగినది అనుభవించు - అని. అలా చెప్పినా, అది కూడా రెండు భాగాలౌతుంది. ఇక నాల్గవభాగం చాలా ముఖ్యమైనది మిగిలింది - మా గృధః కస్యస్విద్ధనం. దాని అర్థం - ఎవరి ధనసంపదలకు ఆశపడకు - అని. ఈ ఉపనిషత్తులోని మిగిలినదంతా ఈ మొదటి మంత్రానికి వ్యాఖ్యానం - అనగా దాని సంపూర్ణమైన అంతరార్థాన్ని విశదీకరించే ప్రయత్నం.

(ఇంకొక సభలో గాంధీజీ ఈ శ్లోకమునే మన హృదయాల నెదుర్కొనే సంక్లిష్టతలకూ, సందేహాలకూ పరిష్కార మొసగే బీజమంత్రంగా వర్ణిస్తూ వివరణం చేశారు.)

ఈ మంత్రం నవసమాజవాదులయొక్క, సామ్యవాదుల యొక్క మదనకూ, తత్వవేత్తలయొక్క ఆర్థికవేత్తల యొక్క తపనకూ కూడా సంతృప్తికరమైన సమాధానం ఇస్తుందని నాకు తోస్తుంది. హిందూ మతస్థులుకాని వారి ఆశయాలను కూడా ఇది సంతృప్తిపరచగలదని చెప్ప సాహసిస్తాను. నా మాట నిజమని నా నమ్మకం. అది నిజమైతే, హిందూ మతంలో ఈ మంత్రానికి అనుగుణం కానిదీ, వ్యతిరేకమైనదీ కూడా మీరు అంగీకరించవలసిన అవసరం లేదు. బాటను నడిచిపోయే సామాన్య మానవుడికి కావలసిన, కోరదగిన ప్రబోధ మింకేమిటి? - ఈ యావజ్జీవకోటికీ అధినేత, కర్త అయిన పరమేశ్వరుడు సకల విశ్వవ్యాప్తుడుగా వున్నాడన్నమాట తక్క? ఈ మంత్రం యొక్క ఈ మొదటి ముక్కలోని భావాన్ని సూటిగా అనుసరించే వుంటాయి. మిగతా మూడు ముక్కలున్నూ. పరమేశ్వరుడు తన సృష్టి సర్వస్వంలోనూ పరివ్యాప్తుడై వున్నాడన్న మాటను నీవు నమ్మినచో, అతనిచే ప్రసాదితము కాని దేనినిగాని నీకు అనుభవయోగ్యం కాదని నీవు నమ్మవలసి వుంటుంది. ఈ లోకంలోని మానవకోటి అంతా అతని సృష్టిలో భాగమే అయివుండుటచే, ఏ ఒక్క మానవునికి చెందిన దేనినిగాని నీవు ఆశించరాదని స్పష్టపడుతుంది. నీవును ఆ

అసంఖ్యాకమైన సృష్టిలో భాగస్వామివని తలిస్తే, ఆ ప్రకారం నీకు చెందిన సర్వమూ త్యజించి, ఆతని పాదములవద్ద సమర్పణ చేయవలసి వుంటుంది. దానిని బట్టి, సర్వత్యాగం అనే క్రియ కేవలం బాహ్యరూపకమైన విసర్జనము మాత్రమే కాక, ఆంతరంగికంగా రెండవ లేక నూతనమైన జన్మతో సమానమని అర్థమిస్తుంది. ఆ క్రియ అజ్ఞానంతో చేసినది కాక, బుద్ధిపూర్వకమైనదే కదా. అందున అది పునరుజ్జీవనహేతువౌతుంది. ఇక, ప్రాణి అయిన వానికి అన్నపానాలూ, వస్త్రాలూ అవసరం కాబట్టి, అట్టి త్యాగ సమర్పణక్రియ లొనర్చినవాడు తన అవసర సంతృప్తికి ఆ పరమేశ్వరునే ప్రార్థించవలసి వుంటుంది. త్యాగానికి సహజ ప్రతిఫలంగా పరమేశ్వరుడు అతనికి వాటిని ఒసగుతాడు. ఇంతటితో ఆగక ఆ మంత్రం యొక్క చివరిపాదం ఇంకా మహత్తరమైన మరొక సందేశాన్ని ఇస్తుంది – "ఒక ప్రాణికి చెందిన దేనిని గాని నీవు ఆశింపకు" అని. ఈ మంత్రోద్దిష్టమైన భావాలను నీవు ఆచరణలో పెట్టిన మరుక్షణం నీవు జ్ఞానవంతుడవైన ప్రపంచ పౌరుడివై, సర్వజీవుల యెడల మైత్రిభావం కలిగి, ప్రశాంత జీవనం గడుపగలుగుతావు. ఇహపరాత్మకమైన మన పరమోత్కృష్టాశయాలనన్నిటినీ ఈ మంత్రం సంతృప్తిపరుస్తుంది.

ఈశోపనిషత్తులోని ఈ ఒక్క శ్లోకాన్నీ జ్ఞప్తి వుంచుకొని, మిగిలిన మత గ్రంథాలన్నీ మరచిపొండి. ఇష్టమైన వారు మత గ్రంథ సముద్రంలో మునిగి ఉక్కిరిబిక్కిరి కావలెనని వుంటే తప్పకుండా కావచ్చును. పండితులైన వారికి – వారైనా అణకువా, జ్ఞానమూ కలవారైతే – అది ప్రయోజనకరం కావచ్చును. కాని సామాన్యజనులను భవసాగరాన్ని తరింపజేయుటకు ఈ ఒక్క శ్లోకము వుంటే మరేమీ అవసరం లేదు.

"ప్రభువగు పరమేశ్వరుడు ఈ విశ్వమందలి సర్వస్వమునను పరివ్యాప్తుడై వున్నాడు. కావున మీకు గల సర్వమును త్యాగమొనర్చి పరమేశ్వరార్పణం చేయండి. తిరిగి పరమేశ్వర ప్రసాదముగా మీకు లభించిన దానిని తీసుకొని, దానిని అనుభవించండి. ఇతరుల సొత్తును ఆశించకండి." హరిజన్.30-1-37, పే.415

ఈ మంత్రమును తెలిపిన మహర్షి దానిలో దైవమునకు 'ఈశ' శబ్దమునే వాడివున్నాడు. 'ఈశ' శబ్దం పరిపాలకుడని అర్థమిస్తుంది. ఈశ్వరుని పాలనాధికారంలో లేనిదేది లేదు. మనకు కనిపించే అన్నిటా దేవుడు పరివ్యాప్తుడై వున్నట్లు ఆ మహర్షి చెప్పాడు. ఇందలి మిగిలిన భావములన్నీ ఈ మూలభావాన్ని అనుసరించే వుంటాయి. ఆ ప్రకారమే ఋషీశ్వరుడు "సర్వమునూ త్యజించు" అని అంటాడు. అనగా, ఈ విశ్వములోగల ప్రతి వస్తువును; మనకు నివాసమైన ఈ అల్పమైన భూగోళమునే కాక, విశ్వ సర్వస్వమంతను త్యజించు, అని దాని అర్థం.

మనం ఈ విశ్వసర్వస్వంలోని అల్పాల్పమైన అణువులవంటి వారము కనుక ఇది నాదనుకోవడం కంటె హాస్యాస్పదమైనది వుండదు కాబట్టి, దానిపై మన అధికారమును త్యజించమంటున్నాడన్నమాట. తర్వాత ఋషి ఏమంటున్నాడంటే – ఆ త్యాగానికి ప్రతిఫలం "భూయిజ్ఞాః" అనగా, "నీకు ఎంత అవసరమో అంత అనుభవించు" అని అర్థం. ఇక్కడ "అనుభవించు" అని భాషాంతరం చేసిన మాటలో గూఢార్థం వుంది. దానిని "ఉపయోగించు" లేక "భుజించు" మొదలైన మాటలలో కూడ అనువదించవచ్చును. అందువల్ల, నీకు అవసరమైన దానికి మించి పొందరాదనే భావం దానిలో ఇమిడి వుంది. కావున, ఈ అనుభవించుట కాని, ఉపయోగించుట కాని, రెండు నిబంధనలకు పరిమితమై వుంటుంది. ఒకటి త్యాగకర్మ. ''బ్రహ్మార్పణం'' అనే దృష్టితో అనుభవించడమన్నమాట. ఇంతటితో మంత్రోక్తమైన భావం ఇంకా పూర్తి కాలేదేమో అన్నట్లు ఆ వెనువెంటనే ఋషీశ్వరుడు మరొక ముక్క చెపుతాడు : "మరొకని సొత్తు ఆశించబోకు" అని. ప్రపంచంలోని సర్వ తత్త్వశాస్త్రాలూ, మతాలూ చెప్పే సత్యమంతా ఈ మంత్రంలో గర్భితమై వున్నదని నా అభిప్రాయం.

ఇప్పుడు ఈ మంత్రార్థం నేటికాలపు పరిస్థితులకు ఏ రీతిగా వర్తిస్తుందో చెపుతాను. ఈ మంత్రం ప్రకారం బ్రాహ్మణుడు, భంగీ, పండితుడు, పాకీపనివాడు, ఎవరు ఏ వర్గానికి చెందిన వారైనా ఒకరు అధికులు కారు,

మరొకరు అల్పులు కారు. అంతా కేవలం పరస్పర సమానులే అవుతారు. కారణం ఈ అందరిని సృష్టించినది ఒకడే సృష్టికర్త కనుక.

నేనిప్పుడు పఠించిన ఈ మంత్రం మన పురుషులు, స్త్రీలు, పిల్లలు, అందరియొక్క హృదయ పేటికలలోను పవిత్రంగా ప్రతిష్టితం కావలెనని నా కోరిక.

ఈ మంత్రాన్ని శ్రుత మొనర్చుకొనిన ఆ ఋషీశ్వరుడు పరమేశ్వరుడు సర్వవ్యాపకత్వాన్ని ఉద్ఘాటించే ఉత్కృష్టభావంతో ఆగలేదు. ఆయన ఇంకా ఇలా అన్నాడు. 'దేవుడు సర్వవ్యాపి కాబట్టి ఏ వస్తువుగాని నీకు చెందినది కాదు; నీ శరీరమైనను నీదికాదు. నీకు కలిగిన సర్వానికీ దేవుడే సర్వాధికారి. అతని సార్వభౌమాధికారానికి తిరుగులేదు, అడ్డులేదు.' కావున ఏ హిందూ మతస్థుడు కాని ఈ విధమైన త్యాగచర్యను చేయవలెనంటే, తాను అజ్ఞాన హేతువువల్ల తనకు చెందినదిగా భావించే సర్వమును, త్యజించి, దానిని ఈశ్వరునికి సమర్పణ చేయవలసి వుంటుంది. ఈ విధమైన త్యాగ, సమర్పణములు గావించినందుకు ఫలితంగా అతనియొక్క తిండి, గుడ్డ, ఇల్లు మొదలైన అవసరాలను తీర్చేభారమును దేవుడే వహిస్తాడని చెప్పబడింది. దీనిని బట్టి, ఈ విధమైన త్యాగ, సమర్పణలనే నిబంధనలను అనువర్తించినప్పుడే, జీవితావసరాలను అనుభవించేందుకు మనం అర్హులమవుతామని చెప్పబడింది. లౌకిక, లంపటములలో చిక్కుకొని, జీవితపు కేంద్ర సత్యమైన ఈ త్యాగ సమర్పణములను విస్మరించకుండుటకు గాను, వాటిని మనం దినం నుంచి దినానికి చేస్తూనే వుండాలి. అన్నిటికీ మకుటాయమానంగా ఋషీశ్వరుడు ఇంకా ఇలా అన్నాడు. "ఎవరి సొత్తును గాని ఆశించకు", అని. ఈ మంత్రోక్తమైన సందేశం ప్రతి మానవ హృదయంలోనూ గర్భితమైవున్న అత్యున్నత పిపాసను– అది లౌకికమైనా, పారలౌకికమైనా కూడా – తీర్చేందుకు ఉద్దేశింపబడినట్లుగా నేను భావిస్తాను. నేను ప్రపంచ మత గ్రంథ సముదాయంలో ఎంత వెదకినా ఈ మంత్రానికి మించిన సత్యం ఏమీ నాకు దొరకలేదు. నేను చదివిన మత సాహిత్యం – అది ఎంత కొలదిపాటి అయినా – అంతా తిరిగి స్మరణకు తెచ్చుకొని చూస్తే, వాటన్నిటిలోనూ ఏ మాత్రం మంచివున్నా అది ఈ శ్లోకభావం నుంచే పుడుతుందని నాకు తోస్తుంది. విశ్వసోదరభావం కావాలంటే – మానవసహోదరత మాత్రమే కాక సర్వజీవ సహోదరత అయినా – అది నాకు ఈ మంత్రంలో గోచరిస్తుంది. ప్రభువగు పరమేశ్వరునిలో – వివిధ విశేషణభూషితుడైన అతనిలో – అచంచల విశ్వాసము కావలెనంటే, అది నాకు ఈ మంత్రం ఉపదేశిస్తుంది. సర్వం పరమేశ్వరాధీనం చేసికొని, అతడే మన అవసరాలను తీర్చేభారం వహిస్తాడనే విశ్వాసం కోరితే – అదిన్నీ నాకు ఈ మంత్రంలో కరతలామలకమవుతుంది. అతడు నా తనువులో, మీ అందరిలో, నరనరంలోనూ అధినివేశుడై వుండడంబట్టి, సర్వజీవకోటి యొక్క సమానతాభావమున్నూ నాకు ఇందులో స్పష్టగోచరమవుతుంది. ఈ సమభావనిరూపణా సామ్యవాద సిద్ధాంతుల అభిప్రాయాలను కూడా సంతృప్తిపరచడానికి సమర్థమైనదని భావిస్తాను. భగవంతునికి చెందిన ఈ సృష్టి సర్వస్వంలో ఏదిగాని నాదనే అహంభావానికి స్థానం లేదని ఈ మంత్రం నాకు బోధిస్తుంది. నాకుగాని, ఈ మంత్రాన్ని విశ్వసించే ఎవరికి గాని, జీవితం ఒక పరమసమర్పణం కావలసి వుండుటచే, అది తోటి జీవకోటియొక్క సంసేవనమునకు అంకితమై వుండవలసినదన్న మాటను వేరుగా చెప్పనవసరంలేదు.

నా మతసారం ఇదే; హిందువులమని పిల్చుకునే అందరికీ ఇదే మతసారంగా భావింపబడదగినది. నా క్రైస్తవ ముసల్మాను మిత్రులకున్నూ, తమ తమ మతగ్రంథాలన్నీ వెతికినా, ఇంతకు మించిన సత్యమేదికాని గోచరించదని కూడా ఉగ్గడించి చెప్పగలను.

హిందూమతం పేరిట నడిచే మూఢవిశ్వాసాలూ అవి అనేకం వున్నాయన్నమాట నేనెరుగనిదికాదని తెలుపుతున్నాను. ఆ మూఢ విశ్వాసాలూ మొదలైనవి హిందూ మతాన్ని కపటాచ్ఛాదనంగా ఉపయోగించుకుని లోక ప్రచారం పొందుతున్నవని తలచుకొన్నప్పుడు నాకు చాలా బాధ కలుగుతుంది. అయినా ఉన్నదున్నట్లుగా చెప్పుకొనక తప్పదు. ఈ మూఢ విశ్వాసాలలోకల్లా చెడ్డది

అస్పృశ్యత అని చెప్పడానికి నేనెప్పుడూ సందేహించలేదు. ఇవన్నీ వున్నప్పటికీ, నేను హిందూ మతస్థుడననే చెప్పుకుంటాను. ఏమంటే, ఈ మూఢనమ్మకాలన్నీ హిందూమతంలో భాగమని నేనే మాత్రం నమ్మను. హిందూ మత మూల సూత్రాలను పరిశీలిస్తే, అది, ఇప్పుడు మీకు నేను వివరించిన సత్యానికీ, నేను ఉదహరించిన ఈ మంత్రానికీ ప్రతికూలమైనది ఏది కూడా హిందూ మతానికి చెందినది కాదని తోసివేయవలసినదిగానే బోధిస్తాయి.

✦

## రామమోహనుడు - సర్వతోముఖ సంస్కరణము

-ఎమ్.వి.ఎన్. సుబ్బారావు

**ఉపోద్ఘాతము:**

**ఉత్తమమైన జీవనము గడపటానికి మహానుభావుల జీవితాలు స్ఫూర్తినిస్తాయి. శ్రీ రాజారామమోహన్‌రాయి అటువంటి ఉత్తమమైన వ్యక్తులలో ఒకరు. శ్రీ ఎమ్.వి.ఎన్. సుబ్బారావు రాజారామ్మోహన్ గారి జీవితాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని చాలా చక్కగా విశ్లేషించారు. ఇది పాఠకులకు చక్కటి స్ఫూర్తినిస్తుంది. ఆనాటి తెలుగు కొంత క్లిష్టతరంగా ఉంది కనుక నేటి తరానికి అర్థమయ్యేలా భావం మారకుండా కొంత సరళమైన తెలుగులో దీనిని పున: ప్రచురిస్తున్నాము.**

మార్పు ప్రకృతి యొక్క ధర్మము, ప్రాణము యొక్క సాక్ష్యము మార్పే, అదే అభివృద్ధి యొక్క జీవము. మార్పులేనిచోట అభివృద్ధిలేదు, ప్రాణములేదు. కాని సామాన్య జనులకు మార్పు అంటే అపనమ్మకము, భయము. మనము గుర్తించగలిగిన, గుర్తించలేకపోయిన జీవమెక్కడ కలదో అక్కడ మార్పుకలదు. బుద్ధిమంతులు ఈ ప్రకృతి ధర్మమును గ్రహించి,తమ జ్ఞానమును వినియోగించి తమ జీవితమును బుద్ధిపూర్వకముగ క్రమక్రమముగా మార్పుచేసికొని అభివృద్ధి పొందుదురు. కానీ సామాన్యులు ఆ సంగతి గ్రహింపలేక తమ తాత ముత్తాతలు ఏవిధంగా ఉన్నారో తాము కూడా అలానే ఏ మార్పు చెందక ఉండవలెనని భావించుచు, అభివృద్ధికి అవసరమగు మార్పులను గురించి బోధించు సంస్కర్తలకు ప్రతిపక్షులై, అభివృద్ధిని ఆటంకపరుచుదురు. సామాన్యులకు మార్పు మహమ్మారివలె అతిభయంకరమగుచుండును. అప్పుడప్పుడు మహాపురుషులే జనింపకుండిన అభివృద్ధియే యుండజాలదు. అన్యాయము పెరిగి ధర్మము క్షీణించునపుడు మహాపురుషులు జననమొంది సంఘమునందు కావలసిన మార్పులు చేసి ధర్మమును కాపాడుదురు.

రామమోహనుడు అట్టి మహాపురుషులలో ఒక్కడు. నవభారతము యొక్క రాజకీయ, సాంఘిక, నైతిక ఆశయము రామమోహనుని యందు మూర్తీభవించినవని అనిన అతిశయోక్తి కాదు. ముందు కావలసినది రాజకీయ సంస్కరణమా, సాంఘిక సంస్కరణమా అని పలువురు పోరాడే ఈ సమయమున రామమోహనుని జీవితమునందు అంశములను పరిశీలించుట లాభకరము. మానవుని జీవితమును ఒకదానితో ఒకటి సంబంధములేనటువంటి గదుల వలె విభజించుటకు సాధ్యపడదు. మన శరీర అవయవములు ఏ విధముగా పరస్పరము సంబంధము కలిగి శరీరమునకు ఐక్యత కలిగించుచున్నవో అదే విధముగా మన వివిధ పరిశ్రమలు పరస్పర సంబంధము కలిగి మన జీవితమునకు ఐక్యత కలిగించుచున్నవి. నైతిక విషయముల నుండి రాజకీయ జీవనమును విడగొట్టి కేవలము రాజకీయ సంస్కరణము కొరకే మా సర్వశక్తులను ఉపయోగించి పరిశ్రమ చేసినచో అభివృద్ధికి చేటు వాటిల్లుట నిశ్చయము. లేక రాజకీయ విషయములను అశ్రద్ధచేసి కేవలము మతసంస్కరణము కొరకే కృషి చేసినచో అప్పుడు కూడా తప్పక విఫలము పొందవలసి వచ్చును. పదార్థ అభివృద్ధి కోరినచో రాజకీయ, సాంఘిక, నైతిక విషయములపై సమానదృష్టి నిలిపి సర్వతోముఖ సంస్కరణమునకు కృషిసలుపవలయును. కుశాగ్రబుద్ధిగల రామమోహనుడు ఈ విషయమును గ్రహించి సర్వతోముఖ సంస్కరణమునకు కృషి సలుపుట వలననే నవయుగ ప్రవక్తయనియు, నవభారతమునకు పిత అని పరిగణింపబడుచున్నాడు.

రామమోహనుడు స్వాతంత్ర్యమును ఎక్కువగా ప్రేమించువాడు. అప్పుడు బ్రిటిషు పార్లమెంటులో

చర్చింపబడు రిఫారమ్ బిల్‌ను గురించుయు, ఫ్రాన్సుదేశములో జరుగు విప్లవము గురించి అతడు కనుపరచినటువంటి సానుభూతి, ఉత్సాహమును అతనికి స్వాతంత్ర్యమునందుండు ప్రేమకు ప్రబల నిదర్శనములు. వార్తాపత్రికలు స్థాపించుటకు హిందువులలో మొదటివాడగుటయేగాక, వార్తాపత్రికల స్వాతంత్ర్యమునకు భంగము కలిగించుటకు గవర్నమెంటు వారు ప్రయత్నము చేసినపుడు రామమోహనుడు ధైర్యముతో పోరాడి హిందూ దేశమునందు రాజకీయాందోళనము లేవనెత్తినవాడయ్యెను. గవర్నమెంటునందలి లోపములను అతడు గ్రహించి వానిని నివారణ చేయుటకు విశేషముగ ప్రయత్నము చేసెను. నేడు హైందవుల మనసుల బాధించు రాజకీయ సమస్యలన్నియు రామమోహనుడు సుమారు నూరుసంవత్సరముల క్రిందటనే గ్రహించి వానికి సదుత్తరములిచ్చుటకు ప్రయత్నము జేసెనని మనము తెలిసికొనినపుడు అతని బుద్ధి వికాసమును, దూరదృష్టియు అర్థము కాగలవు.

రాజకీయ విషయములందు అమిత ఉత్సాహమును కనుపరచినను రామమోహనుడు సంఘసంస్కరణము గురించి ఎక్కువ ఉత్సాహముతో పనిచేసెను. సంఘము దురాచారములకు, మూఢవిశ్వాసములకు లోనయి వ్యక్తుల స్వాతంత్ర్యమును అణగద్రొక్కి వారిమీద అధికారము చలాయించుచు వారిని దాస్యమునకు అలవాటు పరచుట చేతనే దేశమునందు రాజకీయ స్వాతంత్ర్యము లేకపోవుటేకాక హిందువులు ఆత్మగౌరవమును కోల్పొయి దాస్యమన్న అసహ్యమునుగాని స్వాతంత్ర్యమన్న ప్రేమోత్సాహములు కాని లేక, జీవన్మృతులయి ఉన్నారని రామమోహనుడు గ్రహించి, సంఘదురాచారములను అరికట్టుటలో తన శక్తినంతా ఉపయోగించి చివరివరకు కృషి చేసెను. రాజకీయ నిరంకుశాధికారణమును ఏవిధముగా ఖండించెనో అదేవిధముగా సాంఘిక నిరంకుశాధికారమును అసహాయసూరుడయి ఎదుర్కొని అత్యంతముగా పోరాడి సహగమనాది దురాచార పిశాచములను తుంచి సాంఘిక స్వాతంత్ర్య జయపతాకము లేవనెత్తి రామమోహనుడు హైందవుల తీరని కృతజ్ఞతకు పాత్రుడయ్యెను. అదియేకదా యదార్థమగు స్వాతంత్ర్యాభిమానము, ఒకవైపున స్త్రీల యెడల, నిమ్నజాతుల యెడల ఘోరమగు అన్యాయము సలుపుచు వారిమీద నిరంకుశాధికారము చలాయించుచు, పాశ్చాత్య అధికారవర్గమువారు మనకు అన్యాయము చేయుచున్నారని గంభీరముగ ఉపన్యసించుచు, స్వాతంత్ర్యాభిమానులవలె నటించుట ఒకతరగతి రాజకీయ సంస్కర్తలకు ఆచారమయ్యున్నది. వారు ఇతరుల యొక్క చిన్న చిన్న లోపములను గురించి చర్చించుటకు ముందు కొండలంతవిగనున్న తమ లోపములను ముందు గుర్తెరుగరు. రాజకీయ సంస్కరణము కావలసినదే, రాజకీయ స్వాతంత్ర్యము మనము సంపాదించవలసినదే. కాని సంఘసంస్కరణ మనిన నిరసన భావము చూపుచు, సంఘ దురాచారములకు దాసానుదాసులయి ప్రవర్తించుచు, వానిని నిర్మూలనము చేయుటకు తమ చిన్ని వ్రేలయిన ఎత్తక, గడ్డిపోచ మాత్రమయిన త్యాగమవసరము లేనట్టియు, మిక్కిలి చౌకగ ప్రజల యొక్క కరతాళధ్వనులను, కీర్తియు తేగలదట్టియుయైన, రాజకీయ సంస్కరణము గురించి గంభీరముగ ఉపన్యసించువారి దేశాభిమానము యదార్థముగ దేశాభిమానం అనిపించుకొనదని, వారి ప్రయత్నము వలన నిజముగ దేశమునకు ఏ మాత్రము లాభము లేదని నాయభిప్రాయము.

రామమోహనుడు ముఖ్యముగ ప్రఖ్యాతి కలిగియున్నాడు. బ్రహ్మసమాజమును స్థాపించిన మహాపురుషుడని. ఈశ్వరుడు ఏకమేవా అద్వితీయుడని, ఆత్మస్వరూపుడని, మానవులందరు ఈశ్వర బిడ్డలుగా ఒక్క కుటుంబమువారని, మతము మానవవిజ్ఞానముతోపాటు పెరుగునని బ్రహ్మసమాజము యొక్క ముఖ్య సిద్ధాంతములయి ఉన్నవి. రాజకీయ జీవనమునందును, సాంఘిక జీవనమునందును నిరంకుశాధికారము మీద ఎట్లు ఎడతెగని పోరాటము సల్పెనో అట్లే రామమోహనుడు మతజీవనమునందు కూడ నిరంకుశాధికారము మీద దండెత్తెను. అన్ని మతగ్రంథములును గౌరవ పాత్రములేనని అందరు ప్రవక్తలును గౌరవార్హులేయయినను, ఏ గ్రంథముగాని, ఏ ప్రవక్తగాని మానవ హృదయము మీద నిరంకుశాధికారము చలాయింపతగదని రామమోహనుడు మతము నందు స్వాతంత్ర్యము కొరకు పోరాటము సలిపెను. ఇట్లు ఈశ్వరుని యందు విశ్వాసముంచి, మంచితనమే

పునాదిగా చేసికొని, మానవాత్మ యొక్క వివిధపరిశ్రమల ప్రాముఖ్యత గుర్తించి, రాజకీయ, సాంఘిక, మతసంస్కరణములందు తనయావచ్ఛక్తి ఉపయోగించి కృషిచేసి, దేశసేవానిరతుడయి తుదకు విదేశమున తనజీవితమును కోల్పోయిన స్వాతంత్ర్యప్రియుడగు రామమోహనుడు సర్వతోముఖ సంస్కరణము వలననే దేశమునకు ఔన్నత్యమును, యదార్థమగు స్వాతంత్ర్యమును రాగలవని తననిరుపమానమగు జీవితముచే బోధించినాడు.

---

# Stress The Way To Handle

-D. Kalavathi

**Continued...**

**Lack of decision making and dependence on others to make choices for us :**

